క్లుప్తంగా

మానవత్వం చాటుకుంటున్న ఎమ్మెల్యే



జనగామ: హైదరాబాద్‌లోని నీలిమ ఆస్పత్రిలో జనగామ నియోజకవర్గ ప్రజలకు ఉచిత మెరుగైన వైద్య సేవలు అందిస్తామని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నారు. ఎలక్షన్ సమయం నుంచి అనేక మంది నీలిమ ఆస్పత్రిలో ఉచితంగా చికిత్స పొందుతుండగా, సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఆపదలో ఉన్న అనేక మందికి కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తూ తనలోని మానవత్వాన్ని చాటుకుంటున్నాడు. జనగామ మండలం పెంబర్తి గ్రామానికి చెందిన తుపాకుల గంగరాజుకు ఇద్దరు కుమార్తెలు. ఇటీవల దుర్గమ్మ ఆలయ సమీపంలో కారు ఢీకొట్టిన ప్రమాదంలో ఆయన కూతురు మౌనిక తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే మౌనికను నీలిమ ఆస్పత్రికి తరలించగా పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం అందిస్తున్నారు. కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

మైసూరులో సంక్రాంతి వేడుకలు



జనగామ: సంక్రాంతి పండగను పురస్కరించుకుని జనగామకు చెందిన పలువురు ఉపాధ్యాయ దంపతులు మైసూరులోని చండికామాత ఆలయంలో సోమవారం ఉత్సవాలను జరుపుకున్నారు. తెలంగాణ సాంప్రదాయం, మన సంస్కృతిని చాటుతూ అక్కడి మహిళతో కలిసి ముగ్గులు వేసి, వేడుకలను ఘనంగా చేసుకుని అక్కడి ప్రజలకు సంక్రాంతి విశిష్టతను వివరించారు. ఉపాధ్యాయులు పాశికంటి యాదగిరి, శైలజ, మర్యాల రమేష్, మంజుల, బుర్ర రమేష్, లలిత, శివగారి కిరణ్ కుమార్, రజని, పొట్టబత్తిని భాస్కర్, శైలజ, సంతోష్, సుజాత, అంబటి అంజయ్య, సుజాత, లక్ష్మణ్ జి.రజని, తేరాల నవీన్, మాధవి, అజ్మీరా భీమా, సరిత పాల్గొన్నారు.

ఎల్లవ్వ తల్లిని దర్శించుకున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

పాలకుర్తి: మండలంలోని బమ్మెరలో నిర్వహిస్తున్న ఎల్లవ్వ తల్లి జాతరను మాజీ మంత్రి దయాకర్‌రావు సందర్శించారు. అనంతరం ఎల్లవ్వ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు.

వల్మిడిలో పూజలు..

వల్మిడిలోని సీతారామ చంద్రస్వామిని దయాకర్‌రావు దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మాజీ సీఎం కేసీఆర్ ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని తెలిపారు. మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, సర్పంచ్ కత్తి సైదులు తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ కోదండరాంను కలిసిన ఎమ్మెల్యే యశస్విని



పాలకుర్తి: టీజేఎస్ వ్యవస్థాపకుడు ప్రొఫెసర్ కోదండరాంను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపి నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడారు.

జాతర అభివృద్ధికి కృషి

చిల్పూరు: మండల కేంద్రంలోని చిల్పూరు గుట్ట(మబ్బుగుట్ట) సమ్మక్క–సారలమ్మ జాతర అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర అన్నారు. ఇటీవల ఎన్నికైన జాతర కమిటీ సభ్యులు మంగళవారం ఇందిరను గ్రామ శాఖ అధ్యక్షుడు కోళ రమేష్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. జాతరలో సౌకర్యాల కల్పనకు నిధులు మంజూరు చేయించాలని కోరగా రూ. 10 లక్షలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు చైర్మన్ బోళ్ల రాజ్‌కుమార్, వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్ తెలిపారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

జనగామ రూరల్: పట్టణంలోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్న వ్యక్తులను మంగళవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు సాయంత్రం 7 గంటల ప్రాంతంలో పట్టణంలోని బతుకమ్మకుంట దుర్గాకాలనీలోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.51,630 నగదు, 4 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. దాడిలో ఎస్సై అరుణ్, సృజన్ పాల్గొన్నారు.

జనగామ: కైలాసగిరి పర్వత నోములో మహిళ



జనగామ: బొమ్మల కొలువులో మహిళలు



జనగామ: వాయినాలు ఇచ్చిపుచ్చుకుంటున్న మహిళలు



జనగామ: పతంగులు ఎగుర వేస్తున్న యువకులు



అంబరాన్నంటిన సంక్రాంతి వేడుకలు

సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా ప్రజలు సంక్రాంతి, కనుమ వేడుకలను సోమ, మంగళవారాల్లో ఘనంగా నిర్వహించారు. నోములు, వ్రతాలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మహిళలు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. దీంతో వేడుకలు అంబరాన్నంటాయి. ప్రజలు ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. మహిళలు ఇళ్ల ఎదుట ముగ్గులు వేసి గొబ్బెమ్మలను అలంకరించారు. గంగిరెద్దుల వాళ్లు, హరిదాసులు ఇంటింటికి తిరుగుతూ సందడిచేశారు. చిన్నారులు, పెద్దలు పతంగులను ఎగురవేశారు. పలు కాలనీల్లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.



స్టేషన్‌ఘన్‌పూర్: ఇప్పగూడెంలో ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో కోలాటం ఆడుతున్న విద్యార్థులు



జనగామ: ముగ్గువేస్తున్న చిన్నారి



బచ్చన్నపేటలో..



జనగామ: బాలాజీనగర్‌లో ..



జఫర్‌గఢ్: తిమ్మంపేటలో నృత్యం చేస్తున్న యాదవ కులస్తులు



జనగామ: భోగిమంటల వద్ద వార్డు ప్రజలు



కొడకండ్ల: ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు



జనగామ: గాజుల పూజ చేస్తున్న మహిళలు



స్టేషన్‌ఘన్‌పూర్‌లో ..



దేవరుప్పుల: సుత్తె, కొడవలి గుర్తుతో సంక్రాంతి ముగ్గు



దేవరుప్పుల: ముగ్గులు వేస్తున్న మహిళలు



దేవరుప్పుల: బహుమతులు అందజేస్తున్న కృష్ణమూర్తి



జఫర్‌గఢ్: గంగిరెద్దును పూజిస్తున్న కుటుంబం



బచ్చన్నపేట: సిద్దేశ్వరాలయంలో భక్తుల పూజలు

క్రీడలతో ఐకమత్యం పెంపు



జనగామ: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న కౌన్సిలర్ అనిత



రఘునాథపల్లి: ముగింపు పోటీల్లో ఇందిర

జనగామ: క్రీడలతో ఐకమత్యం, మానసిక ఉల్లాసం పెంపొందుతాయని జనగామ 17వ వార్డు కౌన్సిలర్ జక్కుల అనిత వేణుమాధవ్ అన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని శ్రీ ఆంజనేయ యూత్ సహకారంతో యువత, మహిళలకు నిర్వహించిన క్రీడా పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి సంక్రాంతి పండుగ సందర్భంగా వార్డులో క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు. శ్రీ ఆంజనేయ యూత్ కార్యవర్గం, వార్డు ప్రముఖులు కమాలుద్దీన్, కందుల రాజు, కేమిడి కృష్ణ , మాటూరి శ్రీను, పండుగ సాయి, మార్క ప్రవీణ్, నిమ్మ రాకేష్, రాఘవుల మహేష్, శంకర్, చిలుకమారి మనోహర్, చింతకింది నరేష్, కిరణ్, విక్రమ్, బెజాడి కేశవులు, కూరపాటి రాజ్‌చంద్ర, చిగురు నవీన్, బేజాడి హరీష్, చిల్కమారి మని, గుండ శ్రీను, తాళ్ల శ్రీకాంత్, బాలు పాల్గొన్నారు.

క్రీడలతో ఆత్మస్థైర్యం పెరుగుతుంది

రఘునాథపల్లి: క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతతతో పాటు ఆత్మస్థైర్యం పెరుగుతుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర అన్నారు. మండలంలోని ఆంధ్రతండాలో రైస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి వాలీబాల్, కబడ్డీ ముగింపు పోటీలకు సోమవారం ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఫైనల్‌లో ప్రథమ బహుమతి రైస్‌యూత్ యూత్ ఆంధ్రతండా, ద్వితీయ బహుమతి బంజారాబాయి జట్టు అందుకుంది. అలాగే కబడ్డీలో ప్రథమ బహుమతి రాయల్‌యూత్ ఆంధ్రతండా, ద్వితీయ బహుమతి రైస్ యూత్ అసోసియేషన్ అందుకున్నాయి. కార్యక్రమంలో సర్పంచ్‌లు బానోత్ బన్‌సూర్య, ముప్పిడి శ్రీను, రైస్ యూత్ అధ్యక్ష, కార్యదర్శులు మాలోత్‌రాజేశ్వర్‌నాయక్, భూక్య శ్రీనివాస్, బంజారాభాయ్ యూత్ అధ్యక్షుడు చంద్రశేఖర్, యూత్ నాయకులు హరికృష్ణ, రాజేష్, రవికుమార్, సంతోష్, మదు, పవన్, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



రఘునాథపల్లి: పరామర్శిస్తున్న సాంబయ్య



ఆర్థికసాయం అందజేస్తున్న సంఘం సభ్యులు

రఘునాథపల్లి: మండలంలోని వెల్దిలో ఇటీవల సీనియర్ పాత్రికేయుడు రాసమల్ల యాకస్వామి (38), ముత్యాల నీలమ్మ (70), కొయ్యడ సంతోషమ్మ (65) ఇటీవల మరణించిన విషయం విదితమే. సమాచారం తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య మంగళవారం పార్టీ నాయకులతో కలిసి వెల్ది గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఖిలాషాపూర్‌లో అనారోగ్యానికి గురైన హెచ్‌ఎం శాగ కైలాసంను పరామర్శించారు. కంచనపల్లిలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు లోనె రవీందర్‌కు కంటి శస్త్రచికిత్స జరుగగా సాంబయ్య ఆయన నివాసానికి చేరుకొని పరామర్శించారు. ఆయనతో సర్పంచ్ ముప్పిడి శ్రీధర్, నాయకులు కడారి నాగేశ్వర్, రాపోలు రామ్మూర్తి, ఎండీ ఇబ్రహీంపాషా, అయిత జయరాములు తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం

బచ్చన్నపేట: బండనాగారంలో బరాబరి యాదయ్య ఇటీవల మృతి చెందాడు. కాగా, గ్రామ శాలివాహన సంఘం సభ్యులు మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. నిడిగొండ సత్తయ్య, ఇజ్జగిరి మహేందర్, నరేష్, రాములు, శేఖర్, బాలమల్లు ఉన్నారు.

కడవెండిలో..

దేవరుప్పుల : కడవెండిలో కాంగ్రెస్ నాయకుడు గువ్వల ఎల్లయ్య కుమారుడు సందీప్ మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు వేర్వేరుగా పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. పెద్ది కృష్ణమూర్తి, మహేందర్‌జీ, రాంబాబు, సోమనర్సోజీ, పెద్ది శ్రీను, లీనారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, నక్క రమేష్, భిక్షపతి తదితరులు ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి సహకరించాలి

బచ్చన్నపేట: బండనాగారంలో దుర్గామాత ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించాలని ఆలయ కమిటీ చైర్మన్ శివరాత్రి రాజనర్సు కోరారు. మంగళవారం గ్రామంలోని దుర్గామాత ఆలయం వద్ద గ్రామస్తులు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మార్చి 27, 28, 29వ తేదీల్లో దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠ పూజలు, 30న బోనాలు, 31న సామూహిక వన భోజనాల కార్యక్రమాలు ఉంటాయని గ్రామస్తులు ఏక గ్రీవ తీర్మానాన్ని చేసుకున్నట్లు తెలిపారు. ఈ గడువు లోగా అసంపూర్తి ఆలయ నిర్మాణ పనులను పూర్తి చేయాలని అన్నారు. సర్పంచ్ శివరాత్రి కవిత, ఉప సర్పంచ్ బత్తిని రాజలింగం, మాజీ సర్పంచ్ చల్ల సుధాకర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

నియామకం



సదానందంగౌడ్

లింగాలఘణపురం: కాంగ్రెస్ పార్టీ మండల ఇన్‌చార్జ్‌గా మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన బూడిద సదానందంగౌడ్‌ను నియమిస్తూ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ మండలంలో పార్టీని మరింత బలోపేతం చేస్తానని అన్నారు. తనను మండల ఇన్‌చార్జ్‌గా నియమించిన నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిరను మంగళవారం ఆయన మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దిలీప్‌రెడ్డి, నాయకులు ఉపేందర్, మూర్తి, సంపత్ తదితరులు ఉన్నారు.

బ్లాక్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌గా శ్రీరాములు



స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్, చిల్పూరు, జఫర్‌గఢ్, వేలేరు, ధర్మసాగర్ మండలాల పరిధి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మండలంలోని మీదికొండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నాగరబోయిన శ్రీరాములు నియమితులయ్యారు. ఈ మేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర అతనికి నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో తాను చేస్తున్న కృషిని గుర్తించి బ్లాక్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌గా నియమించడం సంతోషంగా ఉందన్నారు. పదవితో తన బాధ్యత మరింతగా పెరిగిందని, పార్టీని క్షేత్రస్థాయిలో మరింతగా బలోపేతం చేసేలా ఇందిర ఆదేశాల మేరకు పనిచేస్తానన్నారు. తనకు పదవి అందించిన నియోజకవర్గ ఇంఛార్జీ సింగపురం ఇందిరకు, సహకరించిన పార్టీ జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఘన్‌పూర్ ఎంపీటీసీ సింగపురం ఇందిర, నాయకులు జగదీష్‌చందర్‌రెడ్డి, గుర్రం యాదగిరి, కాసాని బొందయ్య పాల్గొన్నారు.

భిన్న వర్గాలకు మెరుగైన సేవలు

రఘునాథపల్లి: ముత్తూట్ మనీ లిమిటెడ్ బ్రాంచ్‌ల ద్వారా భిన్న వర్గాలకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు ఆ సంస్థ రీజనల్ మేనేజర్ లక్ష్మీకాంత్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆర్‌వీఎస్ కాంప్లెక్స్‌లో ఆయన నూతన బ్రాంచ్‌ను ప్రారంభించి మాట్లాడారు. జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోకల శివకుమార్, వెల్ది సర్పంచ్ కొయ్యడ స్వామి, ఎంపీటీసీ పేర్నె ఉషారవి, ముత్తూట్ బ్రాంచ్ మేనేజర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన బంజరమల్లన్న జాతర



దేవరుప్పుల: సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని శివనామస్మరణతో ఏటా నిర్వహించే బంజర మల్లన్న జాతర బుధవారం ముగిసింది. పెద్దమడూరుకు చెందిన జోగు కొమురప్ప వారసత్వంగా నిర్వహిస్తున్న మల్లన్న జాతరకు శివభక్తులు పెద్దఎత్తున వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజాప్రతినిధులు ఆకవరం సృజనాపెద్దారెడ్డి, వంగ పద్మ వెంకటేశ్వర్లు, కవితమధుసూదన్‌నాయక్, జాతర నిర్వాహకులు జోగు భిక్షపతి, సోమయ్య, నర్సింహ, కైలాసం, నర్సయ్య, రాములు, రవి, మల్లేష్, పాండు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ అయోధ్య అక్షింతలు



నర్మెట: రత్నతండాలో అక్షింతలు పంపిణీ చేస్తున్న ట్రస్ట్ సభ్యులు



జఫర్‌గఢ్: ఉప్పుగల్లులో..

నర్మెట: రామజన్మభూమి తీర్థ ట్రస్ట్, బీజేపీ దాని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మండలంలోని పలు తండాల్లో మంగళవారం అయోధ్యరాముడి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలు వారి పాదాలకు నీరుపోసి హారతులిచ్చి అక్షింతలను స్వీకరించారు. కార్యక్రమంలో ధరావత్ రాజు, ధరావత్ వినోద్, రమేష్, బాలు, కాల్‌రాం, సక్ర, హర్సింగ్, నరేష్, ప్రవీణ్, కిషోర్, విజయ్, రాజు, సతీష్, నరేష్ పాల్గొన్నారు.

ఉప్పుగల్లులో..

జఫర్‌గఢ్: మండలంలోని ఉప్పుగల్లులో ప్రజాప్రతినిధులు, భక్తులు, గ్రామస్తులు శ్రీరాముడి అక్షింతలను ఇంటింటా పంపిణీ చేశారు. సర్పంచ్ గాదెపాక సువర్ణ అయోధ్య, ఉప సర్పంచ్ నాయిని నరేష్, గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.

జైపాల్‌రెడ్డికి ఘన నివాళి



కొడకండ్ల: నివాళులర్పిస్తున్న నాయకులు



పాలకుర్తి టౌన్: జైపాల్‌రెడ్డి జయంతిలో నాయకులు

కొడకండ్ల: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం యూపీఏ పెద్దలను ఒప్పించి పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశ పెట్టేందుకు మాజీ ఎంపీ జైపాల్‌రెడ్డి చేసిన కృషి ఎనలేనిదని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ అన్నారు. మంగళవారం జైపాల్‌రెడ్డి జయంతిని మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉప్పల చిన్నసోమయ్య, రవీందర్, రమేష్, యాకేష్, భిక్షపతి, ఉపేందర్, సైదులు, వెంకన్న, నరేష్, కనకయ్య పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి టౌన్: కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జైయపాల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, బైరు బార్గవ్, చక్రాల రఘు, పోగు శ్రీనివాస్,జలగం కుమార్, సీరటి చంద్రయ్య, నారగోని ఎల్లయ్య పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి సీపీఐ పోరాటం

చిల్పూరు: ప్రజాసమస్యల పరిష్కారం కోసం సీపీఐ మాత్రమే పోరాటం చేస్తుందని మండల కార్యదర్శి పైస రాములు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు భువనగిరి కుమార్ అధ్యక్షతన పార్టీలో యువత ప్రాధాన్యతపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలపై ఎలా పోరాడాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. వ్యవసాయ సంఘం మండల అధ్యక్షుడు పిట్టల కుమార్, యువజన సంఘం నాయకులు అంకిత్, రాజేష్, సంతోష్, సందీప్, శ్రీకాంత్ ఉన్నారు.